

● పిడుగురాళ్లలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : 6.25
(ఆదివారం సాయంత్రం)



పీ-4 పండుగకు పేదలే అతిథులు

జిల్లా నుంచి 500 మంది హాజరుకు ఏర్పాట్లు

సాయంత్రం 5 నుంచి 7 వరకు కార్యక్రమం

నరసరావుపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో అమలు చేయనున్న పీ-4 కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుంచి 500 మందిని ఎంపిక చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉగాది సంబరాల్లో భాగంగా రాజధానిలోని వెలగపూడి సచివాలయ సమీపంలో భారీగా ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ఆదివారం ఉగాది వేడుకల్లో పీ-4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రారంభించనున్నారు. పేదలే అతిథులుగా ఈ కార్యక్రమాన్ని భారీగా నిర్వహించేందుకు అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి 14 బస్సుల్లో ఎంపిక చేసిన పేదలను పీ-4 ప్రారంభోత్సవానికి తరలించేందుకు చేసిన ఏర్పాట్లపై శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అరుణ్ బాబు సమీక్షించారు. నోడల్ అధికారిగా డీఆర్వో మురళిని నియమించారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్లోని పది సూత్రాల్లో మొదటిది శూన్య పేదరికమని ఆ లక్ష్యంగా పీ-4కి ప్రభుత్వం ఉగాది నుంచి శ్రీకారం చుడుతుందని కలెక్టర్ తెలిపారు. జీఎస్‌డబ్ల్యూఎస్ సిబ్బంది సర్వే చేసి గ్రామసభ ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 20 శాతం కుటుంబాలను పీ-4 లబ్ధిదారులను గుర్తించారన్నారు. ఎంపిక చేసిన వారి తరలింపు, భోజన వసతి, తిరుగు ప్రయాణాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ సూరజ్, డీఆర్వో మురళి తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరు: రాజధాని అమరావతి వేదికగా ఉగాది పర్వదినం నాడు చారిత్రాత్మకంగా పీ-4 కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. పేదల అభ్యున్నతికి ప్రజలు, దాతలు, ప్రభుత్వ సహకారంతో పీ-4 కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. వెలగపూడిలోని సచివాలయం వెనుక ఆదివారం సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనున్నది. 13 జిల్లాల నుంచి 12 వేల మంది సభకు హాజరు కానుండగా అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. ఇక జిల్లాల వారీగా ఈ కార్యక్రమానికి వచ్చే వారికి అవసరమైన ఏర్పాట్లకు సంబంధించి ప్రత్యేకంగా అధికారులు బాధ్యత తీసుకున్నారు. పీ-4లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే క్యూఆర్ కోడ్ ద్వారా పేదలు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించింది. దీనిని మండల స్థాయిలోని ఎంపీడీవోలు పర్యవేక్షిస్తున్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

వేడుకగా.. ఆవిర్భావ దినోత్సవం

- ఉత్సాహంగా తమ్ముళ్ల కార్యక్రమాలు
- వాడవాడలా పార్టీ జెండాల ఆవిష్కరణలు
- ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు
- ఉత్తమ కార్యకర్తలకు సత్కారాలు.. జ్ఞాపికలు అందజేత

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా తమ్ముళ్లు వేడుకగా జరుపుకున్నారు. పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలను జిల్లా అంతటా నేతలు, కార్యకర్తలు కోలాహలంగా జరుపుకున్నారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో, పట్టణాల్లోని వార్డులతో పాటు అన్ని గ్రామాల్లోనూ పసుపు పండుగను టీడీపీ శ్రేణులు సంబరంలా జరుపుకున్నాయి. వాడవాడలా టీడీపీ జెండాలు రెపరెపలాడాయి. పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాలు, చిత్రపటాలకు నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ ప్రాంతాల్లో అన్నదానం, కేక్ కటింగ్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. 43 ఏళ్ల ప్రస్థానంలో పేదలకు టీడీపీ నేతృత్వంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు జరిగాయని నేతలు గుర్తు చేసుకున్నారు. తెలుగువారికి ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. 43 ఏళ్లుగా ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలబడిన పార్టీ టీడీపీ అని నేతలు చెప్పారు. పలు ప్రాంతాల్లో ఉత్తమ కార్యకర్తలను సత్కరించిన నేతలు వారికి ప్రత్యేకంగా జ్ఞాపికలు అందజేశారు.



వినుకొండలో కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన

◆ వినుకొండ నియోజకవర్గంలో వేడుకలు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు నేతృత్వంలో ఘనంగా జరిగాయి. ఉత్తమ కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా సత్కరించారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు ముందుకు తీసుకుపోతున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నేతలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

◆ నరసరావుపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. నరసరావుపేటలోని పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ కార్యకర్తలను సత్కరించారు.

◆ పిడుగురాళ్లలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. పిడుగురాళ్లలోని పిల్లుట్ల రోడ్డులో అన్నదానం చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేసి పేదల జీవితాల్లో ఎన్టీఆర్ వెలుగులు నింపారని యరపతినేని కొనియాడారు.

◆ చిలకలూరిపేట నియోజకవర్గంలో గ్రామాలు, పట్టణంలోని వార్డుల్లో ఆవిర్భావ దినోత్సవాన్ని తెలుగు తమ్ముళ్లు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు.

◆ సత్తెనపల్లి నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో ఉత్సాహంగా జరుపుకున్నాయి. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

◆ మాచర్ల నియోజకవర్గంలో వేడుకలను పార్టీ శ్రేణులు వాడవాడలా జరుపుకున్నాయి. మాచర్లలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

◆ పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ క్రోసూరు, పెదకూరపాడులో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి, నేతలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టర్ బొర్రా గోవర్ధన్‌కు కళారత్న అవార్డు



నగరం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పేదకుటుంబంలో జన్మించి పట్టుదలతో అంచలంచెలుగా ఎదిగి సాహితీలోకంలో తనకంటూ ఒక ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్న బౌద్ధరచయిత బొర్రా గోవర్ధన్‌కు ఉగాది పురస్కారాల్లో భాగంగా ప్రతి ఏటా రాష్ట్రప్రభుత్వం అందించే కళారత్న అవార్డు లభించింది. ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఉగాది వేడుకల్లో ఆయన సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోనున్నారు. మండల కేంద్రమైన నగరం వెనుకబడిన ప్రాంతంగా గుర్తించిన బొర్రా గోవర్ధన్‌కు అభివృద్ధి చెయ్యాలనే సంకల్పంతో శాంతినికేతన్ విద్యాసంస్థను స్థాపించి తన 43 బౌద్ధ రచనలతో పాటు సైన్స్, గణితం, వ్యవసాయం, జీవితచరిత్రలు, సామూహిక రచనలు లాంటివి 112చేశారు. 2015లో ప్రపంచశాంతికి దోహదపడే బౌద్ధరచనలు, ఐక్యరాజ్యసమితి అనుబంధసంస్థయైన అకాడమిఆఫ్‌యూనివర్సల్ గ్లోబల్ పీఏస్‌వారు గౌరవ డాక్టరేట్ అందజేశారు.

పనులేమో పిన్నెల్లి ఇంట్లో.. జీతాలేమో మున్సిపాలిటీ ఇవ్వాలా..

ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం



యూనియన్ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, మార్చి 29 (ఆంధ్ర జ్యోతి): మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంట్లో పనిచేస్తూ మాచర్ల మున్సిపాలిటీ నుంచి జీతాలు ఇవ్వాలంటే ఎలా కుదురుతుందని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సుడిగాలి పర్యటనలో భాగంగా మున్సిపల్ వాటర్ సప్లయి పంపు హౌస్‌ను సందర్శించారు. ఈ మధ్య కాలంలో మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ కింద పారిశుధ్య కార్మికులుగా ఉన్న నలుగురిని అధికారులు విధులు నుంచి తొలగించారు. ఈ నేపథ్యంలో తొలగించబడిన కార్మికులు యూనియన్ నాయకులతో కలిసి మున్సిపాలిటీకి వచ్చిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి వినతిపత్రం అందించారు. విధుల్లోకి తిరిగి తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన జూలకంటి మాట్లాడుతూ మీరు మాజీ ఎమ్మెల్యే పీఆర్కే ఇంట్లో పనిచేస్తూ.. మున్సిపాలిటీలో జీతాలు కావాలంటే ఎలా కుదురుతుందని ప్రశ్నించారు.

యాగంటి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జూలకంటి

టీడీపీ సీనియర్ నేత, మార్కెట్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మామ తోట అనంతరామయ్య అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.. అనంతరామయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం యాగంటి కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోల్ మోడల్‌గా పిడుగురాళ్ల మున్సిపాలిటీ

ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ల మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. శనివారం పిడుగురాళ్ల పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ పిడు గురాళ్లలో పెండింగ్‌లో వున్న పనులకు నిధులు తీసుకొచ్చి వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తానని, ఎక్కడ ఏ పనులు ఎలా చేపట్టాలో ప్రణాళికతో ఉన్నానని తెలిపారు. 33 వార్డుల్లో ఇంటింటికి సాగునీటిని అందించేందుకు రూ.130 కోట్లు మంజూరయ్యా యని, రాబోయే రెండేళ్లలో ఇంటింటికీ కృష్ణాజలాలు అందిస్తానన్నారు. ప్రతి వార్డుకు రూ. 15 లక్షలు కేటాయించి ఆ వార్డుల్లో రహదారులు, డ్రైనేజీతో పాటు పలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా కౌన్సిలర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. చెరువు స్థలంలో సుమారు రూ.10 కోట్లతో పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని, సోలార్ సిస్టమ్‌తో విద్యుత్ సౌకర్యం, జానపాడు, పిడుగురాళ్ల రహదారుల ఆర్‌వోబీ ఏర్పాటు, బైపాస్‌పై లైటింగ్, రెండు ప్రాంతాలలో ఐలవ్ పిడుగురాళ్ల అనే సింబల్ బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. సుమారు 89 లక్షల రూపాయలతో మున్సిపల్ భవన నిర్మాణం పూర్తి, ఆటోనగర్, టిడ్కో గృహాలు పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. పట్టణాభివృద్ధిపై త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని యరపతినేని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కొత్త చినసుబ్బారావు, వైస్ చైర్మన్ వున్నం భారతి ఆంజనేయులు, కమిషనర్ పీ శ్రీధర్, డీఈ శ్రీనివాసరావు, ఏఈ రాఘవేంద్ర, పలువార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

డ్వాక్రా ఉత్పత్తులకు గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డు

పిడుగురాళ్ల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా మహిళల ఉత్పత్తులను ఒకేరోజు అధిక మొత్తంలో కొనుగోలు చేసి డోర్ డెలివరీ చేసిన పిడుగురాళ్ల డ్వాక్రా మహిళలకు గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కింది. పిడుగురాళ్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో పొదుపు సంఘం మహిళలు ఒకేరోజు లక్ష జూట్ బ్యాగ్‌లు బుకింగ్, డెలివరీ చేయడంతో గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదైంది. సంస్థ ప్రతినిధులు పంపిన ధ్రువీకరణ పత్రాలను శనివారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చేతులమీదుగా మున్సిపల్ కమిషనర్ పీ శ్రీధర్, మెప్మా సిబ్బంది శ్రీనివాసు, రాయల్, పొదుపు సంఘం మహిళలు అందుకున్నారు.



ఎమ్మెల్యే యరపతినేని చేతులమీదుగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కమిషనర్ పీ శ్రీధర్, మెప్మా సిబ్బంది

నెలపాటు ధర్మవరం ఎక్స్‌ప్రెస్ అనంతపురం వరకే...

గుంటూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఆపరేషనల్ కారణాలతో నెలపాటు ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌ని అనంతపురం వరకే నడుపుతామని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంబరు. 17215 మచిలీపట్నం - ధర్మవరం ఎక్స్‌ప్రెస్ ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు అనంతపురం వరకే ప్రయాణిస్తుందన్నారు. ఈ కారణంగా నంబరు. 17216 ధర్మవరం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ ఒకటి నుంచి మే 1వ తేదీ వరకు అనంతపురం నుంచి ప్రయాణాన్ని మొదలు పెడుతుందని చెప్పారు.

గుంటూరు మీదగా సంత్రగచి - యశ్వంత్‌పూర్ ఏసీ ఎక్స్‌ప్రెస్

వారంలో ఒక రోజు గుంటూరు మీదగా ప్రయాణిస్తున్న సంత్రగచి - యశ్వంత్‌పూర్ - సంత్రగచి ఎక్స్‌ప్రెస్‌ని వేసవి ఎండలు కారణంగా ఏప్రిల్ నెలలో పూర్తిగా ఏసీ త్రీటైర్ బోగీలతో రైల్వేశాఖ నడపనుంది. జడ్‌ఆర్‌యూసీసీ మాజీ సభ్యుడు ఉప్పులూరి శశిధర్ చౌదరి విజ్ఞప్తి మేరకు రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకొన్నది. నంబరు. 02865 సంత్రగచి - యశ్వంత్‌పూర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ నెలలో ప్రతి గురువారం, నంబరు. 02864 యశ్వంత్‌పూర్ - సంత్రగచి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ప్రతి శనివారం ఏసీ భోగీలతో మాత్రమే ప్రయాణిస్తాయని రైల్వేవర్గాలు తెలిపాయి.

వైసీపీ సానుభూతిపరుల దురాగతం

● టీడీపీ నేత ఇంటికి అక్రమ రిజిస్ట్రేషన్



తమ ఇంటి ముందు శ్రీనివాసరెడ్డి, ఉషారాణి

అమరావతి, మార్చి 29(ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని మునగోడు గ్రామంలో తెలుగు దేశం నాయకుడు దివంగత పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే గణపా రామస్వామిరెడ్డి అన్నకు మారుడు గణపా శ్రీనివాసరెడ్డి భార్య పేరుమీద ఉన్న ఇంటిని, స్థలాన్ని గ్రామానికి చెందిన వైసీపీ సానుభూతి పరులు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న సంఘటన ఆలస్యంగా వెలు గు చూసింది. వివరాలు.. శ్రీనివాసరెడ్డికి తన పూర్వీకుల ద్వారా వచ్చిన 164/1 లో 7.5 సెంట్ల భూమి లభించింది. దానిని ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం 2008లో భార్య ఉషారాణి పేరుమీద రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఆ స్థలంలో ప్రభుత్వం ఇంటిని మంజూరు చేయగా 80శాతం ఇంటిని పూర్తిచేసి డబ్బులు అందుబాటులో లేక నిర్మాణం ఆగిపోయింది. అయింటిని పక్కనే ఉన్న గలబా రాములు, రాఘవమ్మ, శ్రీనివాసరావు, గోవిందమ్మలు గలబా వెంకట్రావుకు నాలుగు నెలల క్రితం సత్తెనపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాయలంలో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. దీనికి సాక్షిగా గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు గలబా సుబ్బారావు సంతకం చేశాడు. గలబా రాములుకు, శ్రీనివాసరెడ్డికి దారి నిమిత్తం కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న శ్రీనివాసరెడ్డి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎలాంటి స్పందన రాలేదు. అధికారులు వెంటనే స్పందించి ఉషారాణికి చెందిన ఇంటితో పాటు స్థలానికి జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఆర్ అండ్ బీ రోడ్లకు మహర్దశ

గుంటూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోడ్లు, భవనాల శాఖకు చెందిన రహదారుల దశ మార్చేందుకు ప్రభుత్వం పెద్దమొత్తంలో నిధులు మంజూరు చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాతిపదికగా తీసుకొని మొత్తం ఏడు రహదారుల అభివృద్ధికి ఉపక్రమించింది. బాపట్ల జిల్లా పరిధిలో అద్దంకి నియోజకవర్గంలోకి వచ్చే ఐఎం రోడ్డు నుంచి ఎన్‌హెచ్‌5 వరకు 1.200 కిలోమీటర్ల పొడవునా మెరుగుపరిచేందుకు రూ. కోటి మంజూరు చేసింది. బల్లికురవ నుంచి ఎన్‌హెచ్‌5 వరకు 8 కిలోమీటర్ల పొడవునా రోడ్డు అభివృద్ధికి రూ. 2.40 కోట్లు, రేపల్లె నియోజకవర్గం పరిధిలో బేతపూడి నుంచి మోర్లవారిపాలెం, పేటేరు మీదగా రావిఅనంతవరం వరకు 6.400 కిలోమీటర్ల పొడవునా రోడ్డు అభివృద్ధికి రూ. 2.05 కోట్లు, పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజక వర్గంలో నుదురుపాడు, బోయపాలెం, డీఎస్ రోడ్డు, ఫిరంగిపురం రోడ్డులో 600 మీటర్ల పొడవునా అభివృద్ధికి రూ. 1.40 కోట్లు, పెదకూరపాడు బయ్యవరం రోడ్డులో 0 నుంచి 8/5 కిలోమీటర్ వరకు రూ. 2.05 కోట్లు, మాచర్ల నియోజకవర్గం పరిధిలో కొండ్రముట్ల - బండ్లమోటు - దుర్గి రోడ్డులో 40వ కిలోమీటర్ నుంచి 54/065 కిలోమీటర్ వరకు రూ. 5 కోట్లు, పొన్నూరు నియోజకవర్గం పరిధిలో పెదకాకాని - వెనిగండ్ల - అగతవరప్పాడు - రెడ్డిపాలెం రోడ్డులో 0 నుంచి 5.900 కిలోమీటర్ వరకు రోడ్ల అభివృద్ధికి రూ. 3.50 కోట్లు మంజూరు చేసింది. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్(రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి), అనగాని సత్యప్రసాదు (రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి), ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట ఎమ్మెల్యే), భాష్యం ప్రవీణ్(పెదకూరపాడు ఎమ్మెల్యే), జూలకంటి బ్రహ్మారెడ్డి(మాచర్ల ఎమ్మెల్యే), ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు ఎమ్మెల్యే) ప్రతిపాదనల మేరకు ఈ రోడ్లను ప్రభుత్వం మంజూరు చేసింది.

ప్రేమ జంట ఆత్మహత్య



రంగనాయక్ (ఫైల్)

రెంటచింతల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన పశ్చిమబెంగాలు రాజధాని కోల్‌కత్తా నగరంలో శుక్రవారం చోటుచేసుకుంది. రెంటచింతల మండలంలోని పాలువాయి గ్రామానికి చెందిన నేనావత్ రంగనాయక్ (25) బయోమెడికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి కలకత్తాలోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆ కంపెనీలో జోవితా అనే యువతితో సన్నిహితంగా మెలుగుతున్నారు. వివాహం చేసుకుందామనుకుంటున్న సమయంలో జోవితా కోల్‌కత్తాలోనే ఉండాలని కోరింది. దీంతో మనస్థాపం చెందిన రంగనాయక్ కలకత్తాలోని భరద్వాజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తానుంట నివాసంలో ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రియుడి ఆత్మహత్య తట్టుకోలేక జోవిత కూడా ఆత్మహత్య చేసుకుంది. రంగానాయక్ మృతదేహాన్ని శనివారం పాలువాయి గ్రామానికి తీసుకొచ్చారు. కోల్‌కత్తాలోని భరద్వాజ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శనివారం నాటికి 521.70 అడుగులు ఉంది. 152.70 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 5088 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7190 క్యూసెక్కులు, ఎస్‌ఎ ల్‌బీసీ ద్వారా 1350, ఎల్‌ఎ ల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో వాటర్‌గా 13,928 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.70 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	145, 154, 165
చికెన్ విత్ స్కిన్(కిలో)	280.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	290.00

నేటి నుంచి పశు బల ప్రదర్శన పోటీలు

బెల్లంకొండ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కందిపాడు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి తిరునాళ్ళ సందర్భంగా ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల పశు బల ప్రదర్శన పోటీలు ఆదివారం నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం పేర్కొన్నారు. న్యూ క్యాటగిరి విభాగంలో ప్రవేశ రుసుం రూ. 650, సమయం 20 నిమిషాలు, మొదటి బహుమతి రూ 40,116లు, ద్వితీయ బహుమతి రూ 30,116లు, మూడవ బహుమతి రూ 25,116లు, ఆరు పళ్ళ విభాగంలో ప్రవేశ రుసుం రూ 500, సమయం 15 నిమిషాలు, మొదటి బహుమతి రూ 25,116లు, రెండవ బహుమతి రూ 20,116లు, మూడవ బహుమతి రూ 15,116లు, రెండు పళ్ళ విభాగంలో ప్రవేశ రుసుం రూ. 300, సమయం పది నిమిషాలు, మొదటి బహుమతి రూ 20,116లు, రెండవ బహుమతి రూ 15,116లు, మూడవ బహుమతి రూ 12,116లు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గలవారు నల్లమేకల శ్రీహరిరావు, సెల్ నెంబరు 9885639505, బండి పల్లెకొండ 6300036959 నెంబర్లను సంప్రదించాలన్నారు.

3 నుంచి పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం

నరసరావుపేట టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 3 నుంచి 9వ తేదీ వరకు నరసరావుపేట కాసు రాఘవమ్మ, బ్రహ్మానందరెడ్డి కళాశాలలో నిర్వహిస్తున్నామని డీఈవో ఎల్ చంద్రకళ శనివారం తెలిపారు. ఏడు రోజులలో మూల్యాంకనం పూర్తిచేయాలని నిర్ణయించామన్నారు. ఇందుకోసం 111 మంది చీఫ్ ఎగ్జామినర్‌లు, 651 మంది ఎగ్జామినర్‌లు, 270 మంది స్పెషల్ అసిస్టెంట్లను నియమించటం జరుగుతుందన్నారు. ఎగ్జామినర్ ప్రతి రోజు 40 పేపర్లను మూల్యాంకనం చేయాలని, వీటిని స్పెషల్ అసిస్టెంట్లు పరిశీలిస్తారని చెప్పారు. మూల్యాంకనం పూర్తయిన వాటిలో 20 పేపర్లు చొప్పున చీఫ్ ఎగ్జామినర్లు పరిశీలించాల్సి ఉంటుందని, అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్ రోజుకు 20 చొప్పున, డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ రోజుకు 45 చొప్పున మూల్యాంకనం చేసిన పేపర్లను పునఃపరిశీలించాలని చెప్పారు. ఈ క్రమంలో మార్కులు వ్యత్యాసం వస్తే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పదవ తరగతి పరీక్షల విభాగం డైరెక్టర్ ఆదేశాలు జారీచేశారని డీఈవో తెలిపారు.

కార్యకర్తలే టీడీపీకి బలం



గుంటూరులోని తన కార్యాలయం వద్ద టీడీపీ జెండా వెగురవేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): టీడీపీకి కార్యకర్తలే బలమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో శనివారం టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆయన నిర్వహించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజావేదికలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యేల్లినేడి రామస్వామి, మొక్కపాటి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. పెద్దమక్కెనలో మార్కెట్‌యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి పాల్గొన్నారు. అలాగే ముపాళ్ళ, నకరికల్లు, రాజుపాలెం మండలాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఆయా మండలస్థాయి నాయకులు జెండాలను ఆవిష్కరించారు.

టీడీపీతోనే అన్నివర్గాల సంక్షేమం

● ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, మార్చి 29(ఆంధ్రజ్యోతి): అన్నివర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని టీడీపీని స్థాపించినట్లు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. దేశ రాజకీయాలలోను టీడీపీ, ఆంధ్రప్రదేశ్‌కు గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్‌టీఆర్‌దేనన్నారు. అనంతరం పిల్లుట్ల రోడ్డులోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలాండ్ సెంటర్‌లో టీడీపీ జెండా ఆవిష్కరించారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త చినసుబ్బారావు, వున్నం నాగమల్లికార్జునరావు, పాండురంగ శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే యరపతినేని ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పిడుగురాళ్ల రూరల్ పరిధిలో అన్ని గ్రామాలలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. అలాగే మాచవరం, దాచేపల్లి, గురజాల మండలాల్లోని అన్ని గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా మండల నాయకులు టీడీపీ జెండాలను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న టీడీపీ

ఎమ్మెల్యే ప్రవీణ్

పెదకూరపాడు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నది టీడీపీప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు వెన్నా సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పెదకూరపాడులో జరిగిన కార్యక్రమంలో జీడీసీసీబీ మాజీ డైరెక్టర్ వరప్రసాద్, మండల నాయకులు అర్తిమల రమేష్, తెలుగు రైతు జిల్లా ప్రధానకార్యదర్శి భాష్యం ఆంజనేయులు, పూర్ణచంద్రరావు, మద్దిరాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



వెల్దుర్తిలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

భావితరాన్ని నిర్మించేది టీడీపీనే

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): భావితరాన్ని నిర్మించేది టీడీపీనే అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్లలో శనివారం నిర్వహించిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు వార్డులలో పర్యటించారు. విజయపురిసౌత్‌లోనూ టీడీపీనాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. వెల్దుర్తి బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రం పటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమాల్లో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కుర్రి శివారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కళ్లం రామాంజిరెడ్డి, లక్ష్మణనాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గంలోని రెంటచింతల, దుర్గి, కారంపూడి, గురజాల మండలాల్లో అన్ని గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆయా మండల పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.



క్రోసూరులో ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

నిరుపేదల సంక్షేమం ఎన్టీఆర్‌తోనే ప్రారంభం

క్రోసూరు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిరుపేదల సంక్షేమం స్వర్గీయ ఎన్టీఆర్ పరిపాలనతోనే ప్రారంభమైందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శనివారం క్రోసూరు ఎన్‌టీఆర్ సర్కిల్‌లో జరిగిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా అచ్చంపేట, బెల్లంకొండ, అమరావతి మండలాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక నాయకులు ఘనం జరుపుకున్నారు.


మాచర్లలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

మాచర్లటౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణంలో శనివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ప్రభుత్వ భూములు, చెరువులు, కుంట భూముల్లో పర్యటించి మ్యాపులను పరిశీలించారు. అభివృద్ధి, ప్రజా అవసరాల నిమిత్తం 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి అవసరమన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల లెక్కలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండాది హైవే మేకల మండి, ఇండోర్ స్టేడియం, దేవాలమ్మ చెరువు, పీడబ్ల్యూడీ కాలనీవరకు పర్యటన సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ మాచర్లలో 100 పడకల ఆసుపత్రి, కేంద్రీయ విశ్వవిద్యాలయం, క్రీడా స్టేడియం, పార్కు, సమగ్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంగణంలో ఉండేలా నిర్మాణాలకు భూమి అవసరమైన నేపథ్యంలో ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

భూములను యథేచ్ఛగా ఆక్రమించుకొని కట్టుకున్న భవనాలను హైడ్రా మాదిరిగా కూల్చివేస్తామని ఎమ్మెల్యే అన్నా రు. సెంటున్నరకు మించిన కట్టడాలను త్వరలో విచారణ చేపట్టి కూల్చివేస్తామని తేల్చి చెప్పారు. మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో భూఆక్రమణలపై సమగ్ర విచారణ జరుగుతుందన్నారు. మంచికల్లు బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి కేంద్ర ప్రభుత్వ అమృత పథకం నిధులు రూ.100 కోట్లతో మాచర్ల పట్టణ ప్రజలకు శుద్ధజాలాను అందించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మే నాటికి తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభిస్తామిస్తామన్నారు. జలజీవన్‌మిషన్ కింద మాచర్లకు రూ.1100కోట్ల నిధులు నియోజకవర్గానికి మంజూరయ్యాయని, త్వరలో పనులను సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ యేడాది చివరినాటికి తాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామన్నారు. పర్యటనలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, చైర్మన్ పోలూరి నరసింహారావు, తహసీల్దార్ కిరణ్‌కుమార్, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

మున్సిపల్ సాధారణ సమావేశం

మాచర్లటౌన్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పోలూరి నరసింహారావు ఆధ్వర్యాన మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. అజెండాలోని 9అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ వార్డుల్లో సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్‌కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, డీఈ సుభాని తదితరులు పాల్గొన్నారు.









నూరు శాతం కాన్పులు ఆసుపత్రిలోనే జరగాలి

డీఐవో డాక్టర్ గీతాంజలి

రాజుపాలెం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): నూరుశాతం కాన్పులు ఆసుపత్రిలోనే జరగాలని డీఐవో డాక్టర్ గీతాంజలి సూచించారు. శనివారం రాజుపాలెం పీహెచ్‌సీని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల లక్ష్యాలు నూరు శాతం పూర్తి చేయాలన్నారు. అనంతరం వ్యాక్సినేషన్, ఫార్మసీ గదులను పరిశీలించారు.

ఎస్సీ, ఎస్టీ కేసును విచారించిన డీఎస్పీ జగదీష్

రెంటచింతల, మార్చి 29(ఆంధ్రజ్యోతి): రెంటచింతల పరిధిలోని రేగులమాన్యంలో అవివాహిత యువతితో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో గురజాల డీఎస్పీ జగదీష్ శనివారం రాత్రి విచారణ చేశారు. నిందితుడు గంగరాజుపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసును శుక్రవారం నమోదుచేశారు.

బస్టాండ్ సమీపంలో గుర్తుతెలియని మృతదేహం



గుర్తుతెలియని మృతదేహం

అమరావతి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): అమరావతిలోని బస్టాండ్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహన్ని(50) స్థానికులు గమనించి పోలీసులకు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ఆచూకీ కోసం విచారిస్తున్నారు. ఆచూకీ తెలిసినవారు 94407 96217కు సమాచారం ఇవ్వాలని కోరారు.

సత్తెనపల్లి సర్కిల్ సీఐగా కిరణ్

సత్తెనపల్లి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): సత్తెనపల్లి సర్కిల్ సీఐగా కె.కిరణ్ శనివారం బాధ్యలుచేపట్టారు. ఆయన గుంటూరు-2 దిశ స్టేషన్‌నుంచి ఇక్కడికి వచ్చారు.




గ్లాస్ ఫిటింగ్ పనులు జరుగుతున్న ఏపీ సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయ భవనం

- పూర్తికావొచ్చిన ఇంటీరియర్ పనులు
- కొనసాగుతున్న గ్లాస్ ఫిటింగ్
- మరో ఎనిమిదెకరాల్లో ప్రజా వేదిక తరహా షెడ్డు

తుది మెరుగుల్లో సీఆర్‌డీఏ

మంగళగిరి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఏపీ సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయ భవనం తుదిమెరుగులు దిద్దుకుంటుంది. రాజధాని అమరావతిలో తొలిగా ప్రారంభోత్సవానికి ఈ భవనం సిద్ధమైపోతున్న సంగతి తెలిసిందే. జీ+7 అంతస్తులతో రూపుదిద్దుకుంటున్న ఈ భవనంలో అటు ఇంటీరియర్ పనులు ఇటు వెలుపలి వక్ష ఎలివేషన్ పనులను ఏకకాలంలో రేయింబవళ్లు నిర్వహిస్తున్నారు. ఈ భవనాన్ని రాయపూడి పరిధిలో సీడ్ యాక్సెస్ రోడ్డు వెంబడే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్వార్టర్స్‌కు సమీపంలో నిర్మిస్తున్నారు. ఇంటీరియర్ పనులు దాదాపు పూర్తికావొస్తుండగా...బయటివైపు చేపట్టిన ఎలివేషన్ పనులు మాత్రం ఒకింత నిదానంగా జరుగుతున్నాయి. ఎందుకంటే ప్రస్తుతం ఎలివేషన్ వర్క్ అంతా అద్దాల బిగింపుకు సంబంధించినదై వుంది. దీంతో ఆ పనులను చాలా జాగ్రత్తగా నిర్వహిస్తున్నారు. ఇదే సందర్భంలో కార్యాలయ ప్రాంగణం సుమారు14.5 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం కూడ చేస్తున్నారు.

ఇదిలావుండగా ఈ సీఆర్‌డీఏ కార్యాలయ భవనానికి ఎదురుగా అంటే తూర్పుదిశగా సీడ్ యాక్సెస్ రోడ్డు వెంబడే ఎనిమిదెకరాల విస్తీర్ణంలో భారీ షెడ్డును కాంక్రీటు దిమ్మెలతో నిర్మిస్తున్నారు. గత వారం రోజులుగా ఈ పనులు జోరుగా సాగుతున్నాయి. సదరు ప్రాంగణంలో ఓపక్క జేసీబీలతో జంగిల్ క్లియరెన్స్ చేస్తూ ఇంకోపక్కనుంచి ఐరన్ బుట్టలను కడుతూ రాడ్ బెండింగ్ పనులను చకచకా జరిపించేస్తున్నారు. అదే సందర్భంలో ట్రాక్టర్ మిషనరీతో ఆగర్లను 30 అడుగుల లోతుగా తీసి క్రేన్‌ల సాయంతో వాటిల్లో ఐరన్‌బుట్టలను దించి ఆ వెంటనే రెడీమిక్స్ కాంక్రీటును పోస్తున్నారు. ఈ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. మొత్తం ఎనిమిదెకరాలలో రెండెకరాల విస్తీర్ణంలో షెడ్ల నిర్మాణం గావిస్తున్నారు. ఇది పీవీపీ స్టీల్ స్ట్రక్చర్ రూపంలో ప్రజావేదిక మాదిరి వుండబోతుంది. సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జరిగే సమావేశాల కోసం దీనిని కాన్ఫరెన్స్‌హాలుగా వినియోగించుకునేందుకు ఈ అతి భారీ షెడ్డును చాలా పక్కాగా నిర్మిస్తున్నారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం కూడ ఈ హాలును గతంలో ప్రజావేదిక మాదిరి వినియోగించుకునే అవకాశం వుంది. గత 2018లో ఈ ప్రాంతాన్ని అప్పటి టీడీపీ ప్రభుత్వం జపనీస్ హ్యూమన్ ఫెసిలిటీస్ సెంటర్ కోసం జపాన్ సంస్థకు కేటాయించింది. ప్రస్తుతం ఆ కేటాయింపులను రద్దు చేసి దానిలో ప్రజా వేదిక తరహా షెడ్డును నిర్మిస్తున్నారు. ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ఈ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఆరు మాసాలలోగా ఈ నిర్మాణ పనులను పూర్తిచేసి సీఆర్‌డీఏకు అప్పగించాలని ఎగ్రిమెంట్‌లో నిబంధన విధించారు.





నాగార్జున సాగర్‌కు.. మహర్దశ

- పర్యాటక అభివృద్ధికి రూ. 25 కోట్లు
- స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద కేంద్రం గుర్తింపు
- నిధుల మంజూరుకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కృషి



నరసరావుపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : నాగార్జున సాగర్‌కు మహర్దశ పట్టనుంది. పర్యాటక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రూ. 25 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద సాగర్‌ను అభివృద్ధి చేయనున్నారు. నిధుల మంజూరుకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేసిన కృషి ఫలించింది. త్వరలోనే పనులు చేపట్టేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది.

పర్యాటక కేంద్రం నాగార్జున సాగర్‌లో బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక చిహ్నాలను సుసంపన్నం చేస్తూ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేయనున్నారు. నాగార్జునసాగర్ బౌద్ధ క్షేత్ర చిహ్నాలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది. ఈ నిధులతో చేపట్టే అభివృద్ధితో పర్యాటకులను మరింతగా ఆకట్టుకునే అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ డైరెక్టరేట్ వివరణాత్మక ప్రదర్శనను అం దించింది. ఈ అభ్యర్థన


ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

మే రకు కేంద్ర పర్యవేక్షణ కమిటీ ఈ ప్రాజెక్టును ఆమోదించింది. మంజూరైన నిధులతో నాగార్జున సాగర్‌లో బౌద్ధ నేపథ్య ఉద్యానవనాలు, బౌద్ధ చిహ్నాల అభివృద్ధితో పాటు రెస్టారెంట్లు, సీసీ టీవీ నిఘా వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు. నాగార్జున సాగర్ పర్యాటక కేంద్రం వెబ్‌సైట్ అభివృద్ధి చేస్తారు. ఇక్కడ చూడదగిన ప్రదేశాల చిత్ర మాలికను వెబ్‌సైట్‌లో పొందుపరచి పర్యాట కులను ఆకట్టుకునేలా చర్యలు చేపట్టను న్నారు. ఉద్యానవనాలను అభివృద్ధి చేస్తారు. ఈ పథకాన్ని ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు నిర్వహణ బాధ్యతలను కేంద్రం అప్పగించింది. ఏడాది కాలంలో ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలన్న కాల పరిమితిని విధించారు. పర్యాటక విభాగం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసే ఈ పథకాన్ని బౌద్ధ ఆనవాళ్లకు ప్రతీకగా ఉన్న నాగార్జునసాగర్ ప్రాంతానికి వర్తింప చేయాలని.. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.. సంబంధిత అధికారుల ద్వారా ప్రతిపాదనను పంపించారు. నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఫలితంగా నేడు రూ. 25 కోట్లు మంజూరు అవ్వటం పట్ల శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, అత్యంత త్వరగా అభివృద్ధి జరిగేందుకు కృషి చేస్తామని వివరించారు.

ఉగాది సందడి

గుంటూరు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): మార్కెట్లో శనివారం ఉగాది సందడి నెలకొన్నది. తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు జరుపుకునేందుకు ప్రజలు పూజా సామాగ్రి కొనుగోళ్ళకు ప్రత్యేక ఆసక్తి చూపారు. ఉగాది పర్వదినం కోసం గుంటూరులోని బ్రాడీపేట, కొరిటెపాడు, గుజ్జనగుండ్ల, బృందావన్‌గార్డెన్స్ , చుట్టుగుంట, చౌత్రా సెంటర్, మార్కెట్, లాలాపేట ప్రాంతాల్లో పూజా సామాగ్రి కొనుగోళ్ళతో కోలాహల వాతావరణం నెలకొన్నది. ఉగాది పర్వదినానికి ముఖ్యంగా మామిడి ఆకులు, వేప పూత, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, అరటికాయలు వంటి పూజ ద్రవ్యాలను కొనుగోళ్ళు పెద్ద ఎత్తున జరిగాయి. బంతి పూలు నాలుగు మూరలు 50 రూపాయలు, అరటిపండ్లు డజను రూ.50ల నుంచి రూ. 80ల వరకు విక్రయించారు. ఇదే అదునుగా పూల ధరలకు రెక్కలొచ్చాయి. మామిడి ఆకులు, వేప పూత, అరటి పండ్లు కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎగబడ్డారు. మరో వైపు కిరాణా షాపులు, వస్త్ర దుకాణాల్లో కూడా కొనుగోళ్ళ కోలాహలం కనిపించింది.


పూలు, మామిడి ఆకుల కొనుగోళ్ళ కోలాహలం



మిర్చి యార్డులో రూ. 347 కోట్ల అవినీతిపై చర్యలకు సిద్ధం

-గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం

గుంటూరు సిటీ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): గుంటూరు మిర్చి యార్డులో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదిక ఆధారంగా బాధ్యులపై అభియోగాలు నమోదు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు సంబంధిత ఉత్తర్వులు మార్కెటింగ్ కమిషనరేట్‌కు చేరినట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వం హయాంలో గుంటూరు మిర్చి యార్డు వేదికగా భారీ అవినీతి జరిగిన విషయం విధితమే. ప్రభుత్వం మారిన తర్వాత తెలుగుదేశం పార్టీ నేతలు చేసిన ఫిర్యాదుతో విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. యార్డులో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికా రులు గత ఏడాది నవంబరులో ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. గడచిన ఐదేళ్ల కాలం లో రూ. 347 కోట్ల అవినీతి, అక్రమాలు జరిగినట్టు నివేదికలో పేర్కొన్నారు. యార్డులో పనిచేస్తున్న 20 మంది అధికారులు, సిబ్బందికి పాత్ర ఉన్నట్లు నిర్ధారించారు. నివేదిక వెలువడిన నెలలు గడిచినా చర్యలకు ఉపక్రమించకపోవటంపై నిరసన వ్యక్తం అయ్యింది. ఈ నేపథ్యంలో బాధ్యులపై చర్యలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న 20 మంది మార్కెటింగ్ అధికారులు, సిబ్బందిపై తొలుత అభియోగాలు నమోదు చేస్తారు. అనంతరం బాధ్యులైన ఉద్యోగులకు నోటీసులు జారీ చేస్తారు. ఉద్యోగుల సమాధానం ఇచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటారు. ఈ ఉత్తర్వులతో మార్కెటింగ్ శాఖలో కలకలం రేగింది.

ఎడ్ల బల ప్రదర్శనను చూస్తుంటే.. పూర్వపు రోజులు గుర్తు కొస్తున్నాయి

- కేంద్రసహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్


తెనాలిరూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): యాంత్రీకరణ లేని రోజుల్లో వ్యవసాయానికి రైతుకు వెన్నుదన్నుగా నిలిచింది ఎడ్లేనని వాటి బల ప్రదర్శనను తెనాలిలో ఏర్పాటు చేయడంతో పండుగ వాతావరణం సంతరించుకుని పూర్వపురోజులు గుర్తుకొచ్చాయని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్లబలప్రదర్శన, పశుపాల ప్రదర్శన పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ దృఢమైన శరీరం, నడకలో రాజసం పందెంలో పౌరుషం కలబోసిన జాతి ఒంగోలు జాతి ఎడ్లన్నారు. యాంత్రీకరణ పెరిగిన రోజుల్లో పూర్వీకుల ఆనవాయితీగా వస్తున్న ఎడ్ల బలప్రదర్శనను నేటి తరంలో కూడా నిర్వహించుకోవడం గొప్పవిషయమన్నారు. ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ఏర్పాటు చేసి వేలాది మంది రైతుల సమక్షంలో నిర్వహించడం సాధారణ విషయం కాదరన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ మన సంస్కృతి ఉట్టిపడేలా బల ప్రదర్శనను చేపట్టిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఎమ్మెల్యే నక్కాఆనంద్‌బాబు మాట్లాడుతూ ఎడ్ల బల ప్రదర్శనతో పాటు పశుపాల ప్రదర్శన, వ్యవసాయ విజ్ఞాన ప్రదర్శనలు కూడా రైతులకు మేలు చేకూరుస్తాయని అన్నారు. ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ అంతరించి పోతున్న ఎడ్లబల ప్రదర్శన కళను తిరిగి నిలబెట్టిన ఘనత ఆల పాటి రాజేంద్రప్రసాద్‌కే దక్కిందన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఒంగోలు జాతి ఎడ్లు మన ఆస్తి అన్నారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ క్రిష్టినా, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లిమాణిక్యాలరావు పలువురు నాయకులు ప్రసంగించారు.


ఎడ్ల బలప్రదర్శనలో కేంద్రసహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి మనోహర్, ఎమ్మెల్యే ఆనందబాబు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

మూగజీవాల దప్పిక తీరుస్తున్న ఫామ్‌పాండ్స్


వేసవి తాపానికి ఫామ్‌పాండ్‌లో నీరు తాగుతున్న గొర్రెల మంద

బాపట్ల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : వేసవితాపానికి అల్లాడిపోతున్న మూగజీవాలకు ఫామ్‌పాండ్స్ దప్పిక తీరుస్తున్నాయి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఫామ్‌పాండ్స్ తవ్వేందుకు పెద్దఎత్తున ప్రోత్సహించారు. దీంతో సన్నచిన్నకారు రైతులు సైతం తమకున్న భూమిలో కొంతప్రాంతంలో పాండ్స్‌తవ్వారు. సాగునీటి సరఫరాలో ఆలస్యమైనట్లు నారుమడులకు నీరందించేందుకు, పొలాలు బెట్టకురాకుండా కాపాడుకునేందుకు ఉపయోగపడే ఈ ఫామ్‌ఫాండ్ ప్రస్తుతం వేసవిలో మూగజీవాల దప్పిక తీరుస్తున్నాయి. నియోజకవర్గంలోని కర్లపాలెం మండలంలో అప్పట్లో తవ్వించిన ఫామ్‌ఫాండ్స్ ఇప్పటికి అదేవిధంగా ఉండటంతో తీరప్రాంతాలలో గొర్రెలపెంపకందారులు ఖాళీగా ఉన్న పొలాలకు వాటిని తీసుకొచ్చి మెపుకొని ఫామ్‌ఫాండ్స్‌లో నీటిని తాగిస్తున్నారు. ఎంతోఉపయుక్తంగా ఉన్న వీటిని ప్రోత్సహించి మరెన్నో తవ్వించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేస్తున్నారు. అదే విధంగా గతంలో తవ్వినవాటికి మరమ్మత్తులు చేసుకునేందుకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేస్తే తవ్వించి ఎక్కువ నీరు నిల్వ ఉండేవిధంగా చూస్తామని రైతులు పేర్కొంటున్నారు. అధికారులు దీనిపై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నానాటికి అడుగంటి పోతున్న నీటిని సంరక్షించి భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన నీటిని, నీటినిల్వలు ఉండేవిధంగా ఫామ్‌ఫాండ్స్ తవ్వించటంతోపాటు గతంలో తవ్విన వాటిని మరమ్మత్తులు చేస్తే బాగుంటుందని నీటి పరిశోధన శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

తీరంలోని పొలాలలో మేత మేస్తున్న గొర్రెల మంద


కృష్ణానదిలో గాలు మార్గం

అధికారులు తవ్వేసినా మళ్లీ పునరుద్ధరణ

గాజుల్లంక - శ్రీకాకుళం మధ్య అక్రమార్కుల బరితెగింపు

కొల్లూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కృష్ణా నదిలో నీటి ప్రవాహం లేకపోవడంతో కృష్ణా - బాపట్ల జిల్లాలోని నది వెంబడి గ్రామాలైన గాజుల్లంక - శ్రీకాకుళం మధ్య అక్రమార్కులు బరితెగిస్తున్నారు. ద్రవ్య అవసరాల పేరుతో నదిలో కొంత కాలం క్రితం గాలు మార్గం ఏర్పాటు చేశారు. ఈ మార్గం గుండా ఇరు జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తులతో పాటు, పశుగ్రాసం రవాణా అవుతున్నాయి. నిఘా, సోదాలు లేకపోవడంతో


కృష్ణానదిలో గాజుల్లంక - శ్రీకాకుళం గ్రామాల మధ్య వేసిన గాలు మార్గాన్ని తవ్వేస్తున్న యంత్రం

అక్రమార్కులకు ఈ మార్గం వరప్రదాయినిగా మారింది. అటు, ఇటు గంజాయి, నాటుసారా తదితరాలను అక్రమార్కులు రవాణా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కృష్ణా జిల్లా శ్రీకాకుళం పరిధిలో నిత్యం రాత్రివేళల్లో భారీ యంత్రాలతో ఇసుకను తవ్వి లారీలకు నింపి ఇదే మార్గం గుండా తరలిస్తున్నారు. ఇసుకు అక్రమ రవాణా ఇరుగ్రామాలకు చెందిన కొంత మందికి భారీ ఆదాయం సమకూరుతుందని సమాచారం. గాలు మార్గంపై వెళ్లినందుకు ఒక్కో లారీకి రూ.400 వసూలు చేస్తు న్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత అధికారులకు కూడా భారీగానే ముడుపులు అందుతు న్నట్లు సమాచారం. అక్రమ రవాణాపై రెవెన్యూ, పోలీసు, ఆర్సీ అధికారులకు ఫిర్యాదులు వెళ్లివెత్తడం తో శనివారం రాత్రి ఆర్సీ ఏఈ తన సిబ్బందితో వచ్చి గాలు మార్గాన్ని తవ్వించారు. అయితే అధికారులు వెళ్లిన నిమిషాల వ్యవధిలోనే నిర్వాహకులు అదే యంత్రంతో గాలు మార్గాన్ని పునరుద్ధరించారు.

ఆదరణ లేని కోర్సులకు ఏఎన్‌యూ శుభం కార్డు

పెదకాకాని, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత ఐదేళ్ల క్రితం ప్రారంభించిన సెల్ఫ్ సపోర్ట్ కోర్సులలో ఆదరణ లేని కొన్ని కోర్సులను మూసివేసేందుకు అకడమిక్ సెనేట్ నిర్ణయించింది. ఈ మేరకు శనివారం జరిగిన సమావేశంలో సభ్యులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముందుగా వర్సిటీ 2025-26 వార్షిక బడ్జెట్‌తో పాటు కొన్ని నూతన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసీ ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గాను తొలుత రూ. 69 కోట్ల 52 లక్షల బ్లాక్ గ్రాంట్‌గా, ఆ తరువాత అదనపు గ్రాంట్ కింద రూ. 14 కోట్ల యాభై లక్షలు విడుదల చేసినట్లు వివరించారు. వర్సిటీ అభివృద్ధిలో లక్ష్యాలు సాధించేందుకు మౌలిక వసతులు కల్పించేందుకు నూతన ప్రతిపాదనలు చేసినట్టు వివరించారు. అందులో భాగంగానే ఇరాక్, లిబియా, మయన్మార్, థాయిలాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల నుంచి విదేశీ విద్యార్థులను ఆకర్షించేందుకు 2024-25 విద్య సంవత్సరానికి రూ. కోటి 75 లక్షల కేటాయించినట్లు వివరించారు. ఈ ఏడాది కంప్యూటర్ సైన్స్ కోర్సులకు, నూతన భవన నిర్మాణానికి 28 కోట్ల 75 లక్షలు విడతల వారీగా ఖర్చు చేసేందుకు బడ్జెట్లో ప్రతిపాదనలు పెట్టారు. కాగా గత ఐదేళ్లలో ప్రారంభించిన కోర్సుల నిర్వహణపై వీసీ, రెక్టార్ల ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించారు. ఇందులో ఓఎస్‌డీ రవికుమార్, ఆర్ట్స్ కళాశాల, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్స్ సురేష్ కుమార్, వీరయ్యలు సభ్యులుగా ఉన్నారు. వీరు వర్సిటీలో ఏర్పాటు చేసిన సెల్ఫ్ సపోర్టు కోర్సుల నిర్వహణను అధ్యయనం చేసి నివేదిక అందజేశారు. అందులో భాగంగా ఎంబీఏ మీడియా మేనేజ్‌మెంట్, ఎల్ఎల్ఎం కోర్సులో లా ఆఫ్ క్రైమ్స్, లేబర్ అండ్ ఇండస్ట్రియల్ కోర్సులను మూసివేస్తున్నట్లు రెక్టార్ ఆచార్య రత్న షీలామణి వెల్లడించారు. భరతనాట్యం, కూచిపూడి, ఎంబీఏ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ కోర్సులను కూడా వచ్చే విద్యా సంవత్సరం నుంచి రద్దు చేస్తున్నట్లు వివరించారు. అయితే ప్రవేశాలు తక్కువగా ఉండి పర్మినెంట్ అధ్యాపకులు పర్యవేక్షణలో ఉన్న కోర్సులను కొనసాగించాలని కమిటీ ప్రతిపాదించడంతో, ఆ ప్రతిపాదనలను అకడమిక్ ఆమోదించింది. అంతకు ముందు వీసీ గంగాధరరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నాక్ ప్లస్ గ్రేడ్ సాధించిందని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుతో వర్సిటీ అభివృద్ధి విస్తృతంగా ముందుకు సాగుతుందని వివరించారు. అందులో భాగంగానే విదేశీ యూనివర్సిటీలతో విద్యాసంస్థలతో ఎంఓయులు కుదుర్చుకున్నట్టు వివరించారు. ఈ సమావేశంలో మాజీ వీసీ ఆచార్య రాఘవులు, పాలకమండలి సభ్యులు ఆచార్య కే సుమంత్ కుమార్, ఆచార్య జగదీష్ నాయక్, ఆచార్య వి. వెంకటేశ్వరరావు, డాక్టర్ సాహెద్ అక్తర్, డైసీ, ప్రిన్సిపల్స్, డీన్‌లు, బిఓఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రభుత్వ ప్రతినిధులు, సేనేట్ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి వీసీ ఆచార్య గంగాధరరావు

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



బడుగు వర్గాల కోసం ఏర్పడినదే టీడీపీ

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



టీడీపీ జిల్లా కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. నరసరావుపేట పట్టణంలోని టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగుర వేసి, ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఎన్‌టీఆర్ ఆశయాలను చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని, అందుకోసం ఎన్నో అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు పునాదులు వేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కారదర్శి నల్లపాటి రామచంద్రప్రసాదు, టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, వేములపల్లి నరసరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, మార్కెట్ యార్డు ఛైర్మన్ పూనాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఎన్‌జీవో కాలనీ, చెక్‌పోస్ట్ సెంటర్, రామిరెడ్డిపేట పాతసమితి కార్యాలయం సెంటర్లో, ప్రకాష్ నగర్, రైల్వే అండర్ బ్రిడ్జి, వివిధ సెంటర్లలో ఎన్‌టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే చదలవాడ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కొల్లి బ్రహ్మయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, పోకా శ్రీనివాసరావు, గుత్తా అంకమ్మచౌదరి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ మీరావలి, చింతిరాల బాలు, అత్తలూరి సుబ్బారావు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ కడియాల రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని కోటలో ఉన్న డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆస్పత్రిలో టీడీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ, నల్లపాటి చిన్నబ్బాయి, కొల్లి ఆంజనేయులు, షేక్ మీరా వలి తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట రూరల్, (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రావిపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో టీడీపీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ఛైర్మన్ పూదోట సునీల్‌కుమార్ ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బంగారం, నగదు తీసుకొని ఉడాయించిన పూజారి

పిచికలపాలెం(శావల్యాపురం), మార్చి 29(ఆంధ్రజ్యోతి): దేవాలయంలో పూజారిగా బాధ్యతలు నిర్వహిస్తానని చెప్పి గ్రామస్థులను నమ్మించి దేవాలయంలోని రెండున్నర సవర్ల బంగారం, నగదు తీసుకొని ఉడాయించిన ఘటన మండలంలోని పిచికలపాలెంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని కోదండ రామాలయంలో విధులు నిర్వహిస్తున్న పూజారి ఇటీవల మానుకోవడంతో ఈనెల 17న అర్జునరావు అనే పూజారి కొత్తగా విధుల్లో చేరాడు. వినుకొండలోని అయ్యప్పస్వామి గుడిలో ఉండి రోజూ విధులకు వస్తానని గ్రామస్థులకు చెప్పాడు. గ్రామంలోని వినాయకస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించాలని గ్రామస్థుల నుంచి 18వేలు నగదు తీసుకొన్నాడు. తిరిగి రాకపోవడంతో ఆరా తీయగా వినుకొండలోని ప్రైవేటు లాడ్జిలో ఉంటున్నాడని తెలిసింది. దీంతో గ్రామస్థులు ఈనెల 24వ తేదీన పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా అర్జునరావు వాడపల్లిలో ఉన్నట్లుగా గుర్తించారు. వెం టనే గ్రామస్థులు వెళ్లగా అప్పటికే హైదరాబాద్‌కు వెళ్లిపోయాడని తెలిసింది. ఆలయంలోని అమ్మవారికి చెందిన నాలుగు తాళిబొట్లు, 18వేల నగదుతో పూజారి ఉడాయించినట్లుగా గ్రామస్థులు పోలీసులకు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

2047 కల్లా స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి పాలన

● ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు
● ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ వేడుకలు



టీడీపీ కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను ఎగుర వేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

వినుకొండ, మార్చి 29(ఆంధ్రజ్యోతి): సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అన్న ఎన్‌టీఆర్ బాటలో రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలకు కొత్త భాష్యం చెప్పిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశారు. ముందుగా నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో కౌన్సిలర్ షకీలా, పట్టణ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, పి.వి.సురేష్, షమీమ్, న్యాయవాది సైదారావు, మీసాల శ్రీనివాసరావు, పత్తి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

శావల్యాపురం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని కారుమంచి, శావల్యాపురం, కనమర్లపూడి గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్, పరిటాల విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈపూరు,(ఆంధ్రజ్యోతి): ఈపూరు, అంగలూరు, కొచ్చెర్ల, కొండ్రముట్ల, బోడెపూడివారిపాలెం, ఇనుమెళ్ళ తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాలిలర్పించారు. అనంతరం టీడీపీ జెండాను ఆవిష్కరించారు.

బొల్లాపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పేరూరుపాడు, బొల్లాపల్లి, వడ్డెంగుంట తదితర గ్రామాల్లో ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ జెండాను ఆవిష్కరించి కేక్‌లు కట్ చేశారు.

నూజెండ్ల, (ఆంధ్రజ్యోతి): నూజెండ్ల, రవ్వవరం, పాత ఉప్పలపాడు, తలార్లపల్లి, చెరుకుంపాలెం తదితర గ్రామాల్లో ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ జెండా లను ఆవిష్కరించారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భావం

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నరసరావుపేట సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నరసరావుపేట రోడ్డులో ఉన్న పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. ప్రాంతీయ పార్టీగా ప్రారంభమై, జాతీయ రాజకీయాలను శాసించే స్థాయికి టీడీపీ ఎదిగిందని పేర్కొన్నారు.



చిలకలూరిపేట నరసరావుపేట సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

కావూరు గ్రామంలోని కొత్తపాలెం సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ జెండా ఆవిష్కరణ చేశారు.

యడ్లపాడు, (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు స్టేజి సెంటర్, మైదవోలు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయం, రచ్చబండ, స్టేజి సెంటర్లలో పార్టీ జెండాలను ఎగురవేశారు. జగ్గాపురం, జాలాది, బోయపాలెం, కారుచోల, లింగారావుపాలెం, కొత్తపాలెం, తిమ్మాపురం, దింతెనపాడు, సందెపూడి తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాలకు చెందిన టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

నాదెండ్ల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గణపవరం, తూబాడు, అమీన్‌సాహెబ్‌పాలెం, సాతులూరు, అప్పాపురం గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలువేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు.

మార్కెట్‌ల వేలం ద్వారా రూ 43.18 లక్షలు ఆదాయం

నరసరావుపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : నరసరావుపేట మున్సిపాలిటీ మార్కెట్‌ల లీజుకు శనివారం కార్యాలయంలో కమిషనర్ జస్వంత్ వేలం నిర్వహించారు. రూ.43.18 లక్షలు ఆదాయం లభించినట్టు ఆయన తెలిపారు. కూరగాయల మర్కెట్‌కు రూ.23 లక్షలు, సంద్రి మార్కెట్‌కు రూ.16.32 లక్షలు, ఇతర మార్కెట్‌ల ద్వారా రూ .3.66 లక్షలు ఆదాయం వచ్చింది. గత ఏడాది కంటే రూ.1.87 లక్షలు ఆదాయం పెరిగింది. వేలం నిర్వహణలో ఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రణాళికలతో మహిళలకు మెరుగైన జీవనోపాధి

● వెలుగు ఏపీఎం వాసుబాబు

శావల్యాపురం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా సంఘాల్లోని మహిళల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం సమగ్ర ఆర్థిక ప్రణాళికలను రూపొందిస్తుందని వెలుగు ఏపీఎం గుమ్మడిల్లి వాసుబాబు అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఆర్థిక ప్రణాళికల తయారీపై శనివారం ఎన్యుమరేటర్లలో రెండో బ్యాచ్‌కి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల్లో చనిపోయినవారిని తొలగించేందుకు, కొత్తవారిని చేర్చుకొనేందుకు ప్రభుత్వం అవకాశాన్ని ఇచ్చిందని, వీవోఏలు అటువంటి వారిని గుర్తించి ఏపీఎం లాగిన్‌లో నమోదుచేయాలన్నారు.


మీ-సేవలో విచారణ

నూజెండ్ల, మార్చి 29(ఆంధ్రజ్యోతి): మండలంలో మీ సేవా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే అదనంగా వసూలు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదుల మేరకు నూజెండ్ల మీ సేవ కేంద్రాన్ని డీఎల్‌డీవో ఎం వెంకటరెడ్డి శనివారం విచారణ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా వసూలు చేయటం, సేవల్లో లోపాలు లేకుండా పారదర్శకంగా అందించాలన్నారు.

సీనియర్ కళాకారులకు ఘన సన్మానం

వినుకొండ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ రంగస్థల కళాకారుల వార్షికోత్సవాల్లో భాగంగా వినుకొండ నియోజకవర్గ ప్రాంత కళాకారుల సంఘం 6వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాలకు చెందిన సీనియర్ కళాకారులు, జాషువా సమాఖ్య అధ్యక్షులు చిలకల జాన్‌సుందరరావు పౌరాణిక నాటక కళాకారులు రామాపురం వెంకటేశ్వర్లు, హార్మోనిస్ట్ బద్దుల వీరాంజనేయులు, హరికథ భాగవతారిణి సిద్దు నాగమల్లేశ్వరిలను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుంపటి మహేష్, సూరాబత్తుని వెంకటేశ్వర్లు, సర్నెపోగు ఎజ్రా, ప్రకృతి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.









ఏఎంఆర్ హేకమేనియా 2కే25 విజయవంతం

● విజేతలుగా ఏఎంరెడ్డి, సెయింట్ మేరీస్ ఉమెన్స్ కళాశాలలు

నరసరావుపేట టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక పెట్లూరివారిపాలెంలోని ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఏఎంఆర్ హేకమేనియా 2కే25 విజయవంతమైందని ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ మల్లికార్జున శనివారం తెలిపారు. యువతను ప్రేరేపించడం, సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరిచే ఉద్దేశంతో నిర్వహించిన ఏఎంఆర్ హేకమేనియా 2025లో ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల బృందం బీ నాగజగదీశ్, డీ మణికంఠ, జీ అజయ్, ఎస్ స్రవంతి మొదటి బహుమతి సాధించారు. చేబ్రోలు సెయింట్ మేరీస్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ఏఐఅండ్‌ఎంఎల్ విద్యార్థులు బీ రాజ్యలక్ష్మి, ఎస్ కోటేశ్వరి, కే మల్లేశ్వరి, డీ జ్యోతి రెండో బహుమతి గెలుచుకున్నారు. విజేతలకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డిప్లొమో ప్రిన్సిపాల్ కే కృష్ణారెడ్డి, కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతిశ్రీనివాసరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై నిజాలు వెల్లడించాలి

● బ్రదర్ నందమూరి క్రిస్టర్ డిమాండ్

చిలకలూరిపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి విషయంలో నిజానిజాలు ప్రభుత్వం వెంటనే ప్రజలకు వెల్లడించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ పాస్టర్స్ ఫెలోషిప్ రాష్ట్ర అదనపు కార్యదర్శి, పల్నాడు జిల్లా అధ్యక్షుడు బ్రదర్ నందమూరి క్రిస్టర్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక శాంతినిలయం చర్చిలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రవీణ్ హత్యకు సంబంధించి పోలీసులు విచారణ వేగవంతం చేసి పారదర్శకంగా వివరాలు తెలియచేయాలని ఆయన కోరారు.

